కాంగ్రెస్, బీజేపీల డిపాజిట్లు గల్లంతు చేస్తా

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేస్తానని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని అల్వాల్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మహిళల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. అల్వాల్ డివిజన్‌లో బీఆర్ఎస్ గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని తెలిపారు. నాయకులు చింతల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పరమేష్, నిర్మలరెడ్డి, విద్య తదితరులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించండి

మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సతీమణి మర్రి మమతరెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం వెంకటసాయినగర్‌లో, వెంకటేశ్వరనగర్ తదితర కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. కార్పొరేటర్ సబితకిషోర్, అనిల్‌కిషోర్‌గౌడ్, మధుకర్, సంతోష్, కాలనీ ప్రతినిధులు సురేష్ కుమార్, శివయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


మర్రి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నేత నాగప్ప తదితరులు

కారు గుర్తుకు ఓటు వేయాలి

మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు ఖాయమని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. పలు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ చేరికలు..

బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వినాయక్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేత ఎం.నాగప్ప మర్రి రాజశేఖర్‌రెడ్డి, నందికంటి శ్రీధర్, సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత

ప్రజా సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. మల్కాజిగిరిలోని బృందావన్ కాలనీలో బోనగిరి సురేష్ యాదవ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ నేత బోనగిరి సురేష్‌యాదవ్‌తో పాటు సుమారు 100 మంది కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు శ్రీనివాసులు, నాయకులు మాజీ మున్సిపాల్ చైర్మన్ జి.సూర్యనారాయణరెడ్డి, నాయకులు మేకల రాముయాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా సదర్ ఉత్సవాలు

గౌతంనగర్: సదర్ ఉత్సవాలు యాదవులకు ప్రతిరూపమని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మిర్జాల్‌గూడ సదర్ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

మల్కాజిగిరి: సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు జె.వరలక్ష్మి పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మాటల మనిషి కాదని, చేతల మనిషిగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.


వెంకటాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న మర్రి మమతారెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్


మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న మహిళా మోర్చా నేతలు


మిర్జాల్‌గూడ సదర్ ఉత్సవాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఉప్పల్ నియోజకవర్గ ఓటర్లు 5,29,396

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గ ఓటర్లు 5,29,396గా నమోదయ్యాయి. ఇందులో పురుషులు 2,75,216 ఉండగా మహిళలు 2,59,140, ఇతరులు 40 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. గతంలో ఈ ఓటర్ల సంఖ్య 5,10,187గా ఉండేది. అందులో పురుషులు 2,65,493 ఉండగా మహిళలు 2,44,657, ఇతరులు 37 మంది ఓటర్లు ఉండేవారు. నిన్నటి వరకు కొత్త ఓటర్లకు చివరి అవకాశం ఇవ్వడంతో 19,209 మంది కొత్త ఓటర్లకు అవకాశం లభించింది.

సందర్శించిన వ్యయ పరిశీలకులు

ఉప్పల్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్ మీనా(ఐఆర్ఎస్) మంగళవారం ఉప్పల్ ఎన్నికల కార్యాలయాన్ని సందర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జంగ్ తెలంగాణ 2023

బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేద్దాం


ప్రచారంలో ప్రీతిరెడ్డి

బోడుప్పల్: పార్టీ కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేద్దామని మహిళా విభాగం నాయకురాలు చామకూర ప్రీతిరెడ్డి అన్నారు. బోడుప్పల్ 18వ డివిజన్ పరిధిలోని సాయిరాంనగర్ కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పులకండ్ల హేమలతారెడ్డి, నాయకులు పులకండ్ల జంగారెడ్డి, ప్రమోద్‌కుమార్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో బీజేపీ జెండా ఎగరవేస్తాం


మచ్చబొల్లారంలో రోడ్ షోలో ఎన్.రాంచందర్‌రావు

అల్వాల్: మల్కాజిగిరిలో బీజేపీ జెండాను ఎగరవేస్తామని మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఎన్. రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం మచ్చబొల్లారంలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు కోరారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



బోడుప్పల్: బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు మహనీయుల వేషధారణలో అలరించారు. కరస్పాండెంట్ గంగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాలల దినోత్సవం

అల్వాల్: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని యాప్రాల్‌లోని అర్ష స్కూల్ ఆఫ్ లర్నింగ్ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విజ్ఞాన్ విద్యానికేతన్‌లో బాలల దినోత్సవం

కుషాయిగూడ: బాలల దినోత్సవ వేడుకలను విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సంఘ సేవకురాలు డాక్టర్ పునకొల్లు చంద్రకళ విద్యార్థులకు బిస్కెట్లు, చాకెట్లు పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



టపాసుల విషయంలో గొడవ.. వ్యక్తిపై దాడి

మల్లాపూర్: పెద్ద టపాసులు పేల్చవద్దని చెప్పినందుకు ఓ వ్యక్తిపై ఐదుగురు దాడి చేసిన ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మల్లాపూర్ సూర్యనగర్ కాలనీకి చెందిన పల్లపు పుల్లయ్య, తన్నీరు సాంబశివరావు ఎదురుఎదురుగా నివాసం ఉంటారు. దీపావళి రోజు ఆదివారం సాయంత్రం పల్లపు పుల్లయ్య కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాలుస్తున్నాడు. బాంబుల శబ్దాలు గట్టిగా రావడంతో తన్నీరు సాంబశివరావు వచ్చి చిన్న టపాసులు కాల్చుకోవాలని చెప్పడంతో పలువురు దాడి చేశారు. గాయాలు కావడంతో సాంబశివరావును ఆస్పత్రికి తరలించారు. భార్య తన్నీరు శ్రావ్య ఫిర్యాదు మేరకు నాచారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి జీవితం అద్భుతం

సినీ దర్శకుడు, నటుడు తరుణ్ భాస్కర్

మల్లాపూర్: విద్యార్థి జీవితం అద్భుతమని, జీవితంలో ఎలాంటి అడ్డంకులనైనా తట్టుకునే శక్తిని పాఠశాలలోనే విద్యార్థి నేర్చుకుంటారని చిత్ర నిర్మాత, సినీ దర్శకుడు, నటుడు తరుణ్ భాస్కర్ అన్నారు. నాచారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవం, బాలల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఆఫ్ ఎల్ఎక్స్ఎల్ ఇడియాస్ కృష్ణ చైతన్య, పాఠశాల చైర్మన్ నవనీత రావు, ప్రిన్సిపాల్ సుమ మీనన్, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ కుమార్, చీఫ్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ పవన్, సాంబ, కిషోర్ కుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణ, మణికంఠ, రమ్య, జానకీ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు దుస్తుల పంపిణీ

మేడ్చల్‌రూరల్: నిరుపేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేట్‌బషీరాబాద్ ఎస్ఐ ప్రవీణ్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములు కోరారు. గుండ్లపోచంపల్లిలో రోటరీ క్లబ్, సేవా భారతి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొంపల్లి రోటరీ క్లబ్ అధ్యక్షుడు సుమన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా సమాజసేవలో భాగస్వామ్యం కావాలన్నారు. తాము సంపాదించిన దాంట్లో ఎంతో కొంత పేదలకు పంచి పేదరిక నిర్మూలనకు పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రాహుల్, సభ్యులు పరగ్షా, ఆర్కె గుప్త, సురేశ్, జనాథ్, జ్యోతి, శ్వేత, రమేష్, సేవా భారతి ప్రముఖ్ హన్మంత్‌రావు, మహేశ్ పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన ర్యాలీ

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్ మెడికల్ కళాశాల, సీఎంఆర్ టెక్నికల్ కళాశాల ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలో జాతీయ మధుమేహ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద చైర్మన్ గోపాల్‌రెడ్డి ర్యాలీ ప్రారంభించగా అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు ప్రధాన వీధుల్లో మధుమేహంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

ఆర్థిక సాయం

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పాపయ్యకాలనీకి చెందిన దండు బిర్మాలు(58) గుండెపోటుతో మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మెట్టు వెంకన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రేగు రాజు, సోమ్‌రాజు, రమేష్, కన్నా, శ్రీనివాస్, పరుశురాం, యాకయ్య, రవి, లింగం, యాదగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

'అనురాగ్'లో ఉచిత వైద్య శిబిరం

ఘట్‌కేసర్: ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ సెల్ యూనిట్-1 ఆధ్వర్యంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మధుమేహం, థైరాయిల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఫార్మసీ డీన్ వసుధ భక్షి, నీలిమ వైద్యులు, ఎన్ఎస్ఎస్ సెల్-1 ప్రోగ్రాం ఆఫీసర్ నవీన్, ఫార్మసీ విభాగం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాబా శంకర్, వలంటీర్లు శాంతశ్రీ, సౌమ్య, చందన, దివ్యాన్ష, హర్షిత్ తన్వీర్ పాల్గొన్నారు.

మామిడి తోటలో మందు పార్టీ

జవహర్‌నగర్: జవహర్‌నగర్‌లో వందలాది మందితో ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కి మామిడి తోటలో మందు పార్టీ నిర్వహించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఓటర్లను ప్రభావితం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఓ వైపు అధికారులు ప్రకటనలు చేస్తున్నా అది కేవలం ప్రకటనలకే పరిమితమైందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి జవహర్‌నగర్‌లోని లక్ష్మీనర్సింహస్వామి కాలనీ సమీపంలోని ఓ ఫామ్‌హౌస్ (మామిడితోట)లో స్థానిక కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు వందలాది మంది విందు పార్టీకి హాజరయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రజలకు డబ్బు, విందు భోజనాలు ఏర్పాటు చేశారని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎన్నికల అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఓటమి భయంతోనే..

కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణతో ఓటమి తప్పదనే బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని జవహర్‌నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ నాయకుల మందు, విందు భోజనాలపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఈసీని కలిసి ఫిర్యాదు చేయనున్నామన్నారు.

పోలీసుల అదుపులో పలువురు..

మామిడి తోటలో మందు పార్టీ జరుగుతుందనే సమాచారం మేరకు జవహర్‌నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పలు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల అధికారుల సూచనల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సీతారాం తెలిపారు.

బీఆర్ఎస్ ఇంటికి ఖాయం


ఉప్పల్ బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి

- ఉప్పల్‌లో పరమేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయం
- పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

ఉప్పల్: ఉప్పల్‌లో పరమేశ్వర్‌రెడ్డి గెలుపును ఆపడం ఎవరి తరం కాదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. యువ నాయకుడి గెలుపు కోసం కార్యకర్తలు, నేతలు, అభిమానులు కేవలం 15 రోజులు కష్టపడాలని పిలుపునిచ్చారు.

◆ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ప్రజల్లో కాంగ్రెస్‌పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

◆ ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు, ఉద్యమకారులు ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడి ఆధ్వర్యంలో మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు వనంపల్లి గోపాల్‌రెడ్డి, హబ్సిగూడ సీనియర్ నేత వినేష్‌రెడ్డి, వెలుగుట్ల గుడి చైర్మన్ కొంగల శ్రీధర్, సీనియర్ నేత, వంశరాజ్, సీనియర్ నేత సర్వరాజ్, ఉద్యమకారులు ఎరువ అశోక్, కొంగల నర్సింహ, గరిక ప్రభాకర్, శ్రీలతాయాదవ్, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మీ, హబ్సిగూడ డివిజన్ కార్యదర్శి భాగ్యరేఖ, చర్లపల్లి యూత్ వింగ్ నేత రాముతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. తవిడ బోయిన గిరిబాబు ఇతర నేతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాధరణ

కుషాయిగూడ: మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్‌లో మందముల పరమేశ్వర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు స్వచ్ఛందంగా స్వాగతం పలుకుతూ ఆదరిస్తున్నారన్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే..

మల్లాపూర్: హెచ్‌సీ ఎల్‌నగర్, కేఎల్‌రెడ్డినగర్ కాలనీల్లో కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

గడప గడపకి కాంగ్రెస్ పార్టీ ప్రచారం

కాంగ్రెస్ నేత బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓల్డ్ మల్లాపూర్, పఠాన్ బస్తీ, ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేసి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. బెల్లం గట్టయ్య, రాజుగౌడ్, బాలరాజుగౌడ్, బొంగొని ఉమేష్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, పర్వతాలు, ప్రభాకర్‌రెడ్డి, ఫసియుద్దీన్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు కాంగ్రెస్‌లోనే ప్రాధాన్యం

రామంతాపూర్: కేసీఆర్‌నగర్‌లో వివిధ కాలనీలు, బస్తీల్లో మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, సీనియర్ నేత ఎం.సైదయ్య యాదవ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ గ్యారంటీల సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. శ్యామ్, షకీల్, పరమేష్, జాని తదితరులు పాల్గొన్నారు.


హెచ్‌బీకాలనీలో మార్వాడీ సమాజ్ ప్రతినిధుల మద్దతు కోరుతున్న పరమేశ్వర్‌రెడ్డి


ఓల్డ్ మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎన్‌జీఆర్ఐ చీఫ్ సైంటిస్టు శ్రీనివాస్‌శర్మకు పురస్కారం



ఉప్పల్: ఎన్‌జీఆర్ఐ చీఫ్ సైంటిస్టు డా.ద్రోణ శ్రీనివాస్‌శర్మకు ప్రతిష్టాత్మక సీతారాం రుంగ్టా స్మారక పురస్కారాన్ని అందజేశారు. నగరంలోని సీఎస్ఐఆర్ - ఎన్‌జీఆర్ఐ పరిశోధన సంస్థ చీఫ్ సైంటిస్టు శ్రీనివాస్‌శర్మ ఖనిజ అన్వేషణ, బంగారు లోహ శాస్త్రంపై చేసిన కృషికి ఈ పురస్కారం అందజేశారు. డా.శ్రీనివాస్‌శర్మ యూనివర్సిటీ ఆఫ్ ఆస్ట్రేలియాలో పోస్ట్-డాక్టోరల్ రీసెర్చ్ ఫెలోగా, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో ఫెలోగా ఉన్నారు. 2022 సంవత్సరానికి ప్రతిష్టాత్మక జాతీయ భూవిజ్ఞాన పురస్కారం అందుకున్నారు.

కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక బస్సులు

బోడుప్పల్: కార్తీక మాసం సందర్భంగా దివ్య దర్శనాల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు చెంగిచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కవిత వెల్లడించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకు కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర ఆలయం, చీర్యాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, ఆలియాబాద్ రత్నాలయం, మేడ్చల్ బద్రినాథ్ ఆలయం, వర్గల్ సరస్వతి ఆలయం, కొమరవెల్లి మల్లన్న ఆలయం, కొండ పోచమ్మ ఆలయాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. సమాచారం కోసం ఫోన్: 79892 94648.

కార్తీక మాసం పూజలు ప్రారంభం



గౌతంనగర్: కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వాణీనగర్ విజయ వినాయక ఆలయంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాలాభిషేకం నిర్వహించారు.

మేమంతా కారు డ్రైవర్లం


చిలుకానగర్‌లో క్యాబ్ డ్రైవర్స్‌ను ఆహ్వానిస్తున్న ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గం ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కారు డ్రైవర్స్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న లక్ష్మారెడ్డికే క్యాబ్ డ్రైవర్ల మద్దతు ఉంటుందన్నారు. బన్నాల ప్రవీణ్, నెర్లం భాస్కర్‌గౌడ్, పల్లె నర్సింగరావు, జగన్, పండ్ల కిషన్, పల్లె రాజ్‌కుమార్, బింగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీ ఫేజ్-1లో ప్రచారం

కుషాయిగూడ: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనే తిరిగి బీఆర్ఎస్‌కు అధికారం కట్టబెడతాయని మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. హెచ్‌బీకాలనీ ఫేజ్-1లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, దేవేందర్, ఆర్ కే రెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో సంతోషంగా కార్మికులు

మల్లాపూర్: కేసీఆర్ పాలనలో కార్మికులు సంతోషంగా ఉన్నారని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్‌లో ఉప్పల్ నియోజకవర్గం కార్మికుల ఆత్మీయ సమ్మేళనాన్ని బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, ఉపాధ్యక్షుడు హమాలీ శ్రీను ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మట్లాడుతూ కార్మికులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని మర్చిపోవద్దన్నారు. ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, తాడురి శ్రీనివాస్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఓటర్లను కోరారు. నాచారం రాఘవేంద్రనగర్‌కు చెందిన 70 మంది యువకులు బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్‌శేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.

కేసీఆర్‌కు హ్యాట్రిక్ ఇవ్వండి ప్లీజ్..

కాప్రా: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజలకు ఆకాంక్షలను నెరవేరుస్తూ అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన సీఎం కేసీఆర్‌కు హ్యాట్రిక్ ఇవ్వాలని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ నార్త్‌కమలానగర్, భవానీనగర్, ఏపీఎస్ క్వార్టర్స్ తదితర కాలనీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నేతలు తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనీరెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


హెచ్‌బీకాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి


నాచారంలోప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్